ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక




రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 141 | పేజీలు: 5 | వెల: రూ.3/- | సోమవారం 1 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## అరగంటలో 660 పేజీల నివేదికపై మాట్లాడమంటే ఎలా?

### హరీష్ రావు సీరియస్

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)


కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేసి, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వరా? అని ప్రశ్నించారు. 660 పేజీల నివేదికపై అరగంటలోనే అన్నీ మాట్లాడాలంటే ఎలా? ఇది సాధ్యమయ్యే పనేనా?అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. కమిషన్ నివేదికపై రేపు, ఎల్లుండి కూడా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

"నాకు రెండుగంటల సమయం ఇవ్వాలి. మధ్యలో జోక్యం చేసుకోవద్దు. ఆదివారం రోజు సభలో నివేదిక పెట్టారంటేనే వారి ఉద్దేశం అర్థమవుతోంది. కోర్టుకు వెళ్లడం మాకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గతంలో ఇలాంటి విషయాలపై ..మిగతా 2లో

# కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

### అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం అర్ధరాత్రి వరకు సుదీర్ఘ చర్చ



హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ఆర్థిక అవకతవకలను విచారించడానికి తెలంగాణ కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తు కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా చర్చ సాగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కమిషన్ నివేదికలోని పలు అంశాలను ప్రస్తావించారు. "జస్టిస్ పీసీ ఘోష్ తమ నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలు గుర్తించారు. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశ పూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకలు వంటి అంశాలను కమిషన్ ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని, అసలు ప్లానింగ్ లేదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చి చెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రకారం.. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత ..మిగతా 2లో

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)

రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుబచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు..






## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిపై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రచురించాలని, సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు స్వీకరించాలని సూచించింది. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ..మిగతా 2లో



## యూపీఎస్సీ అభ్యర్థుల కోసం మోదీ 'ప్రతిభా సేతు' పోర్టల్

### ఇక వారికి ఉద్యోగాలు దొరకడం ఈజీ!

### 125వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)

యూపీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ప్రతిభా సేతు పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. 125వ మన్ కీ బాత్ సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వదేశీ వస్తువులు, ఆకస్మిక వరదలు, క్రీడలపై ప్రధాని మోదీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'యూపీఎస్సీ పేరు వినే ఉంటారు. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒక్కటైన సివిల్ సర్వీసెస్ పరీక్షలను యూపీఎస్సీ నిర్వహిస్తుంది. అత్యంత ప్రతిభావంతులైన వేలాది మంది అభ్యర్థుల స్వల్ప తేడాతో తుది జాబితాలో చోటు కోల్పోతుంటారు. ఫలితంగా వారు వేరే పరీక్షల కోసం మళ్లీ సిద్ధం కావాల్సి ఉంటుంది. దీని వల్ల సమయం, ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కు యువకులే అంబాసిడర్లు



### యువత వారి భవిష్యత్తు కోసం పోరాడాలి

### 2029 రాహుల్ ప్రధాని నామ సంవత్సరం కావాలి

### వచ్చే ఏడాది జరిగే కేరళ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి

### కేరళలో ఎంపీ కేసీ వేణుగోపాల్ 'మెరిట్ అవార్డ్-2025'లో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

అలెప్పి, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్: 'దేశంలోని యువత హక్కులను బీజేపీ కొల్లగొడుతోంది. యువత హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోంది. మీరే మా నమ్మకం. యువకులే కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లు. మీ భవిష్యత్తుతోపాటు దేశం కోసం పోరాడండి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పెద్ద ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రతి భారతీయుడి ఓటు హక్కును కాపాడేందుకు.. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని కోరారు. కేరళలోని అలెప్పి పట్టణంలో కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి ..మిగతా 2లో

# కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ

మొదటి పేజీ తరువాయి...

నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్డీఎస్ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది.

ప్రాజెక్ట్‌లో అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నాయి. ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, బీఎఫ్‌సీ, ఆర్ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందువల్ల ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగించడం సముచితం. అందుకే ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించడానికి స్పీకర్ అనుమతితో సభ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రకాల అంశాలు, విచారణ అర్హమైన విషయాలు ఈ కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఉండడం వల్ల సీబీఐ దర్యాప్తునకు మా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణలో ఊరు, పేరు అంచనాలు మార్చి దోచుకున్న వాళ్లందరినీ శిక్షించడానికి అవసరమైన నిజాయతీతో కూడుకున్న విచారణ జరగాలని ఆశిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రసంగం అనంతరం తెలంగాణ అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది.



# జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

మొదటి పేజీ తరువాయి...

సెప్టెంబర్ 9వ తేదీన అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలని కోరింది. ఇక సెప్టెంబర్ 10వ తేదీన తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.ఇదిలావుంటే ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. గడువు ముగిసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.

# మంచిర్యాల ఎస్‌బీఐలో భారీ కుంభకోణం

**ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్..**

**మంచిర్యాల, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం)**




మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.

రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు.

మా బంగారం ఎక్కడిపోయింది?, మా డబ్బులు తిరిగి వస్తాయా?, ఎంతకాలంగా ఈ మోసం జరిగింది?, ఇంకా ఎంత మోసం జరిగి ఉండవచ్చు? అని భాదితులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతా లోపాలను బయటపెట్టింది. తాజా ఘటనతో ఎందుకు ఇంతకాలం ఎవరికీ అనుమానం కలగలేదు? రోజువారీ ట్రాన్సాక్షన్‌లలో చెక్‌లు ఎందుకు లేవు? అనే ప్రశ్నలు లేవనెత్తాయి. వారం రోజుల పాటు వివిధ కోణాల్లో విచారణ జరిపిన పోలీసులు ఎట్టకేలకు రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ స్కామ్ లో ప్రధాన నిందితుడిగా ఉన్న నరిగె రవీందర్ తో పాటు మరో 44 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో ముగ్గురు ప్రధాన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన క్యాషియర్ రవీందర్‌తోపాటు బ్యాంక్ మేనేజర్, మరో 8 మంది సిబ్బంది ఉన్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.వారి వద్ద నుండి15.237 కిలోల బంగారు ఆభరణాలు, రూ. లక్ష 22 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ తతంగం నడిపినట్లు కమిషన్ చెప్పారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితులను కటకటాల్లోకి పంపించినట్లు ఆయన వివరించారు. ఈ వ్యవహారంలో మరింత లోతుగా విశ్లేషణ చేసి ఎంతటి వారున్న వదిలేదేది లేదని, శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కేసు పురోగతిలో కీలకపాత్ర పోషించిన పోలీసులకు నగదు పురస్కారం అందచేసి కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## యూపీఎస్సీ అభ్యర్థుల కోసం మోదీ

# 'ప్రతిభా సేతు' పోర్టల్

మొదటి పేజీ తరువాయి...

డబ్బు రెండు కోల్పోతారు. అలాంటి వారి కోసం కొత్తగా డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించాం. దాని పేరు ప్రతిభా సేతు. ప్రతిభా సేతులో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో అన్ని దశలు దాటి తుది జాబితాలో చోటు దక్కని వారి డేటా ఉంటుంది. ఈ పోర్టల్‌లో 10వేల మందికిపైగా ప్రతిభావంతులైన డేటా ఉంది. ఈ పోర్టల్ ద్వారా ప్రైవేటు సంస్థలు అభ్యర్థుల సామర్థ్యాన్ని తెలుసుకొని ఉద్యోగాలు ఇవ్వొచ్చు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే వందలాది మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### స్వదేశీ వస్తువుల ఉపయోగించాలని మోదీ పిలుపు

అమెరికా సుంకాల వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్వదేశీ మంత్రాన్ని ఎత్తుకున్నారు. రానున్న రోజుల్లో వరసుగా పండుగలు ఉండటంతో ప్రతిఒక్కరు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. 'ఈ సమయంలో దేశం మొత్తం గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటోంది. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని వేడుకలు జరుపుకోనున్నాం. ఈ పండుగల నడుమ స్వదేశీ మంత్రాన్ని మరవద్దు. భారత్‌లో తయారైన వస్తువులనే బహుమతులుగా ఇవ్వండి. దేశంలో ఉత్పత్తి అయిన వస్త్రాలనే ధరించండి. భారత్‌లో తయారైన వస్తువులతోనే ఇళ్లను అలంకరించండి. జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోండి. స్వదేశీ అని గర్వంతో ఎలుగెత్తి చాటండి. ఇదే స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలి. మన మంత్రం వోకల్ ఫర్ లోకల్. మన మార్గం ఆత్మనిర్భర్ భారత్. మన లక్ష్యం వికసిత్ భారత్' అని నరేంద్ర మోదీ అన్నారు.

### భారీ వర్షాలు, వరదలపై ఆందోళన

ఇక దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై ప్రధాని మోదీ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు దేశాన్ని పరీక్షిస్తున్నాయని అన్నారు. పలు రాష్ట్రాల్లో భారీ వరదలు కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అనేక మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీ ఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగించారని కొనియాడారు. అలాగే వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ముందుకు దూసుకెళ్తున్న జమ్ముకశ్మీర్

జమ్ముకశ్మీర్‌లో ప్రకృతి విపత్తు సంభవించినా అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి ప్రస్తావించారు. దేశ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారని, పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్‌లోని పుల్వామాలో తొలి డే అండ్ నైట్ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇవి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

# అరగంటలో 660 పేజీల నివేదికపై మాట్లాడమంటే ఎలా?




మొదటి పేజీ తరువాయి...

ఇందిరాగాంధీ, అద్వాణీ కూడా కోర్టుకు వెళ్లారు. ఆదరాబాదరాగా ఆదివారం సభలో పెట్టారంటేనే మీ కుట్రలు అర్థమవుతున్నాయి. మీరు చేసిందంతా పొలిటికల్ డ్రామా అని తెలుస్తోంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ దర్యాప్తు నిష్పాక్షికంగా జరిగిందా? లేదా? తేలాలి. నిష్పాక్షికంగా జరగకపోతే ఆ కమిషన్ నివేదిక చిత్తుకాగితమని సుప్రీం కోర్టు చెప్పింది. అరోపణలపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్‌లో స్పష్టంగా చెప్పారు. సభ్యులకు 8బి, 8సి కింద నోటీసులు ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా ఉంది. 8బి కింద నోటీసులు ఇవ్వకపోతే ఆ కమిషన్ నివేదికలు చెల్లవని సుప్రీంకోర్టు చెప్పింది.ఎమర్జెన్సీపై విచారణ జరపాలని షా కమిషన్ వేశారు. దానిపై దేశమంతా కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెట్టారు. షా కమిషన్‌ను ఆనాడు నోటికి వచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తిట్టారు. చట్టాలను తుంగలో తొక్కుతూ ఏకపక్షంగా ఈ కమిషన్ ఇచ్చారు. 8బీ నోటీసులు ఇవ్వకుండా నివేదిక ఇచ్చారని ఆ రోజు సుప్రీం కోర్టు కొట్టేసింది. మాపై వేసిన ఈ కమిషన్ కూడా రాజకీయ ప్రేరేపితం, కుట్రే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కూడా కోర్టులో నిలబడదు. ఇది డొల్ల రిపోర్టు. హక్కులకు భంగం కలిగినప్పుడు ఎవరైనా కోర్టుకు వెళ్తారు. నివేదికను రద్దు చేయాలనే కోర్టుకు వెళ్లాం. అసెంబ్లీలో చర్చించవద్దని కోరలేదు" అని హరీశ్‌రావు అన్నారు.


# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే దేవాదుల ప్రాజెక్ట్ పూర్తి కాలేదు

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వర ప్రదాయని**

**ఈ ప్రాజెక్టు ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు**

**దేవాదుల ఫేజ్ 3 ప్యాకేజీ 6 పనులకు 1015 మంజూరుకు క్యాబినెట్ ఆమోదం**



జనగామ, ఆగస్టు31 (ప్రభాత ఉదయం) : గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే దేవాదుల ప్రాజెక్ట్ పూర్తి కాలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే దేవాదుల ప్రాజెక్ట్ పూర్తి కాలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్న వెంటనే అవసరమైన బడ్జెట్ మంజూరు ఇచ్చారన్నారు. నాలుగు నియోజక వర్గాల ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్ 3 ప్యాకేజీ 6 పనులు పూర్తి చేయడానికి 1015కోట్ల నిధుల మంజూరు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, మంత్రి వర్గానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వరప్రదాయని అని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని చెప్పారు. దేవాదుల ఫేజ్ 3 ప్యాకేజీ 6 ద్వారా స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, తుంగతుర్తి నియోజక వర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. కానీ గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో అప్పట్లో ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఆ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రమే దృష్టి పెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చిందని కడియం శ్రీహరి తెలిపారు. ఇంకో 2 నుండి 3 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుందని అన్నారు. అనేక సార్లు ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల పనుల కోసం టెండర్లు పిలిచినా, కేటాయించిన టెండర్ అమౌంట్ సరిపోవడం లేదని కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేశారని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, అవసరమైన బడ్జెట్‌ను పెంచి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దీంతో ప్రాజెక్ట్ పనులు మళ్లీ ప్రారంభమవనున్నాయని, తాము అడిగిన వెంటనే ఈ సాంక్షన్లు ఇచ్చినందుకు నియోజకవర్గాల ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కడియం శ్రీహరి తెలిపారు.

# కాంగ్రెస్‌కు యువకులే అంబాసిడర్లు

మొదటి పేజీ తరువాయి...

కేసీ వేణుగోపాల్ ఆదివారం నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్-2025' కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. పలువురు ప్రతిభావంతులైన టెన్త్, ప్లస్ టూ విద్యార్థులు, యువతకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు వారిలో స్ఫూర్తి నింపేందుకు ఈ అవార్డులు ఎంతో దోహదపడతాయన్నారు. 100 శాతం ఫలితాలు సాధించిన 150 పాఠశాలల్లోని 3,500 మంది విద్యార్థులకు అవార్డులు అందించడం అభినందనీయమన్నారు.

దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని.. 100 శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కేరళ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. కేరళలో అమలవుతున్న వయోజన విద్యా కార్యక్రమం కూడా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతోందని చెప్పారు. విద్యకున్న ప్రాధాన్యత గురించి తెలంగాణ సమాజానికి కూడా తాను ప్రతి సందర్భంలో చెప్పడమే కాకుండా తెలంగాణలో విద్యాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని వివరించారు. తెలంగాణలోని పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పించామని చెప్పారు. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్న కేరళపట్ల తనకు ఒకింత అసూయ కలుగుతోందని రేవంత్ వ్యాఖ్యానించారు.

### 21 ఏళ్లకే ఎమ్మెల్యే ఎందుకు కాకూడదు?

దేశంలోని యువత వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిని గుర్తించాలని సీఎం రేవంత్ కోరారు. 'చిన్న వయసులోనే యువత సివిల్స్‌కు ఎంపికై ఐఏఎస్‌లుగా జిల్లా పాలనా వ్యవస్థను సమర్థంగా నడుపుతున్నప్పుడు 21 ఏళ్లకే యువత ఎమ్మెల్యేలు ఎందుకు కాకూడదు? ఆ దిశగా రాజ్యాంగాన్ని సవరించుకోవాలి. దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉండగా దాన్ని 18 ఏళ్లకు తగ్గించారు. కానీ ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కనీస వయసు 25 ఏళ్లుగానే ఉంది. ఇకనైనా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది'అని రేవంత్ అభిప్రాయపడ్డారు.

2029లో లోక్‌సభ ఎన్నికలు రెండు ప్రధాన శక్తుల మధ్య జరగబోతున్నాయని.. యువత ఈ అంశాన్ని గ్రహించాలని కోరారు. వచ్చే ఏడాది జరిగే కేరళ ఎన్నికలను 2029లో దేశ భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలుగా రేవంత్ అభివర్ణించారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని.. ఆ ఏడాదిని రాహుల్ ప్రధానినామ సంవత్సరంగా అందరికీ చాటాలని చెప్పారు. యువతను ప్రోత్సహించేందుకు కేసీ వేణుగోపాల్ చూపుతున్న చొరవను ప్రతి రాష్ట్రంలో, ప్రతి నియోజకవర్గంలో స్ఫూర్తిగా తీసుకొని నాయకులు ముందుకెళ్లాలని రేవంత్ కోరారు.



పత్తికుంట వద్ద జరుగుతున్న నిమజ్జనంలో ఏసీపి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

# గణేష్ నిమజ్జనం ఊరేగింపులో జాగ్రత్తలు పాటించాలి: ఏసీపి శ్రీనివాస్

రాజేంద్రనగర్ ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) హైందవులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రాంతమైన పత్తి కుంట ను ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... గణేష్ ఊరేగింపు లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వై శ్రీధర్, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి, సంధ్య, బాబురావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుకోసారి వస్తా
# ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తా





## ఎంపీడీకే అరుణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) నేను ఓడిపోయాక ఈ ప్రాంత అభివృద్ధి కొంటుపడిందని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గద్వాల ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడేమీ కనబడటం లేదని ఆమె ఆరోపించారు.తపస్ గురువందన కార్యక్రమంలో ఎంపీ డీకే.అరుణమ్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ – గద్వాలలోని అనంత కన్వెన్షన్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపబర్చిన పలువురు ఉపాధ్యాయులను ఎంపీ డీకే.అరుణ, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అభివృద్ధికి దూరమైంది: ఎంపీ డీకే అరుణ

– బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గద్వాల అభివృద్ధికి దూరమైంది, పాలకుల దోపిడీకి గురవుతోంది.– నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ మరేమీ కనిపించడం లేదు– ఒకప్పుడు అభివృద్ధికి కేరాఫ్‌గా ఒక వెలుగు వెలుగిని గద్వాల ఇప్పుడు అభివృద్ధి అన్న పదానికి అమడదూరంలో కొట్టుమిట్టాడుదోంది

వారి తప్పును... నేను సరిచేస్తా..– నేను ఎంపీగా ఉన్న మహబూబ్ నగర్ లో ఈ నియోజకవర్గం లేదు, అందుకే ఈ ప్రాంతం కోసం నేను అనుకున్నంత చేయలేకపోతున్నారు.– ఒప్పుడు ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఉన్న గద్వాలను నాగర్ కర్నూల్ లో కలిపారు. నాపై కోపంతో ఓ పెద్ద రాజకీయనాయకుడు చేసిన తప్పిదమే ఇది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో ఆ తప్పును సరిదిద్దుతా.. మళ్లీ మహబూబ్ నగర్ పార్లమెంటులో కలిపేస్తాం

ఇకపై 15రోజులకోసారి వస్తా..

– మహబూబ్ నగర్ ఎంపీగా ఏడు నియోజకవర్గాలలో ఉన్న కార్యక్రమాలు పార్టీ బాధ్యతలతో గద్వాలకు దూరమవుతున్నాన్నారు. అందుకే నే ప్రాంతం అభివృద్ధి అనే పదానికి రోజు రోజుకు మరింత దూరంగా జరిగిపోతోంది. జిల్లాలో ఎక్కడ చూసినా చిద్రమైన రోడ్లే కనిపిస్తున్నాయి. ఈ ప్రాంత బిడ్డగా ఈ పరిస్థితిని నేను చూస్తూ ఉండలేను. ఇకపై 15 రోజలకు ఓసారి గద్వాలకు వస్తాను.. ఇకపై ఇక్కడ ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తాను.ఈ ప్రాంత నేతగా నమ్మిన ప్రజలకోసం నావంతు కృషి చేస్తాను.నడిగడ్డకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తా

మీరే.. మార్గనిర్దేశకులు గురువులు సమాజంలో మార్గనిర్దేశకులన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే విద్యను, విజ్ఞానాన్ని నేర్పించే గురువులు నిత్య పూజ్యనీయులు, ఆదర్శ ప్రాయుడు. నూతన ఒరవడిలో విద్యా బోధన చేస్తూ దేశ ప్రగతికి మీ వంతు సహకారం అందించాల్సిన బాధ్యత మీదే

ఆ బాధ్యత మీదే ఈరోజుల్లో టెక్నాలజీ వాడకం, అనర్థాలు, ఉపయోగాలపై చిన్నప్పటి నుంచే పిల్లల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజుల్లో చిన్న పిల్లలు మొబైల్ వాడకం, వ్యసనం గురించి అందిరికీ తెలిసిందే. ఆ మొబైల్ ఫోన్ మిస్ యూజ్ వల్ల కలిగే నష్టాలను స్కూల్ టైమ్ నుంచే పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యత గురువులదే అన్నారు.

తపస్ పనితీరు భేష్– ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ పనితీరు భేష్ అన్నారు.ఒకప్పుడు తపస్ అంటే చిన్న చూపు ఉండేది కానీ ఇప్పుటు ఇద్దరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఎన్నిక చేసేకోగల స్థాయికి చేరింది.ఈ క్రమంలో తపస్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ పనితీరు నిజంగాఅభినందనీయమన్నారు. ముమ్ముందు తపస్ మరింత ఉన్నతస్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తపస్ స్టేట్ ప్రెసిడెంట్ హనుమంతరావు, జిల్లా ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఐ శ్రీధర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, అయ్యస్వామి తదితరులు ఉన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) అయిదు రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా వివిధ వార్డులలో పూజలందుకున్న బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయాచోట్ల ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర లో డప్పు చప్పుళ్లకనుగుణంగా యువతీ యువకులు నృత్యాలు చేశారు. దాండియా, కోలాటాలు ఆడి సందడి చేశారు. 'గణపతి బప్పా మోర్యా' నినాదాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి. గద్వాల పట్టణ పరిధిలో నదీఅగ్రహారం పుష్కరఘాట్ వద్ద కృష్ణానదీలో గణనాథులను నిమజ్జనం చేసి వెళ్లిరా.. విఘ్నేశ్వరా అంటూ సాగనంపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాలతో అడుగడునా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య ఆధ్వర్యంలో గద్వాల సీఐ టి.శ్రీను, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐల తో పాటు ఇతర పోలీసు అధికారులు పర్యవేక్షించారు.







## పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 7సి బ్లాక్,8బి బ్లాక్,17సి బ్లాక్, 21సి సంజయ్ పూరి స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట రమణ, నరేందర్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, అమర్నాథ్, లక్ష్మారెడ్డి, సురేష్, శ్రీను మేస్త్రి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, మల్ల రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, శోభా కృష్ణారెడ్డి, రాజు, రవి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.



## గణమైన గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల కాకతీయ నగర్, సాయి నగర్, మహంకాళి నగర్, వెంకటపాపయ్య నగర్, తంగరాజు బస్తి, పాపమ్మ బస్తి, పంచమి కాలని, పీజేఆర్ నగర్ పేస్ 1,2 తదితర కలోనిలల్లో కొలువైన వినాయక మండపాల కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ గణేషుణ్ణి దర్శించుకొని అన్నసమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లో నిర్వహించడంతోఫాటు అన్నసంతర్పణ నిర్వహించడం ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఇంతటి ప్రేమ ఆప్యాయత చూపిన కాలనీ సబ్యులకు ప్రత్యేకించి దాన్యవములు తెలుపుతూ ఆ వినాయకుని కృప మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, రవి, ముజీబ్, లాలన్, వెంకటకృష్ణ, రవీందర్, తాయప్ప, యాదగిరి, వేలు, రాంచెదర్, గణేష్, మధు, ఎదుపాయల శ్రీను, రాము, సిల్వరాజ్, శ్రీను, అంజి తదితరులతోపాటు, కాలనీ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ శ్రీశ్రీనగర్, ఇంద్ర నగర్ లో స్థానిక గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, శ్రీ శ్రీ నగర్ అధ్యక్షుడు దుర్గేష్, జనరల్ సెక్రెటరీ కిట్టు, ఇంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, క్యాషియర్ రాజు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, మురళి యాదవ్, మాదరి శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ నందు నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల ప్రమోషన్ పొందిన పదిమంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, కాజా బాషా, బషీర్ అహ్మద్, మద్దిలేటి, వెంటేష్ శెట్టి, రామ్మూర్తి, చంద్రశేఖర్ లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, మీడియా కార్యదర్శి రాజు సాగర్, నారాయణ, కృష్ణ గౌడ్, నాగేష్ , బుచన్న తదితరులు పాల్గొన్నారు





# అధ్వానంగా గద్వాల ఆర్టీసి బస్టాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31 ( ప్రభాత ఉదయం) రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా మని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నారు. అవి మాటలకేపరిమితమయ్యాయి.కొన్నేళ్లుగా గద్వాల ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా మారింది. జిల్లా కేంద్రంలోని గద్వాల ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారింది. ప్రతిరోజూ 120కిపైగా బస్సులు కర్నూల్, శ్రీశైలం, కడప, తిరుపతి, బెంగుళూరు,హైదరబాద్, రాయచూర్ తో పాటు వివిధ ప్రాంతాలకు పైగా తిరుగుతున్నాయి. నిత్యం వేల మంది ప్రయాణికులు గద్వాల బస్టాండ్ మీదుగా తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుం టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2023 లో గద్వాల ఆర్టీసి బస్టాండ్‌ను పునరుద్ధరించారు. బస్టాండ్ ప్రాంగణంతో పాటు కొన్ని చోట్ల సీసీరోడ్డు వేశారు. మిగత చోట్ల సీసీ రోడ్లు వేయకపోవడంతో వర్షం వచ్చినప్పుడుల్లా ఎక్కడి నీరు నిలిచి పెద్ద పెద్ద గుంతలు ఏర్ప డటంతో బస్సు డ్రైవర్లు బస్టాండ్ లోకి రా వాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. బస్టాండ్ లో కనీస వసతుల కల్పనను వదిలేశారు. కోట్లరూపాయలు వెచ్చించి బస్టాండ్ రూపురేఖలు మారుతాయని భావించారు కాని అసంపూర్తి నిర్మాణంతో బస్టాండ్ అభివృద్ధికి నోచుకోకపోగా మరింత అధ్వానంగా మారింది. ప్రయాణి కులకు తాగడానికి నీరు అందుబాటులో ఉండదు. బస్టాండ్ ముందుబాగంలో ఖాళీ ప్రదేశంలో బహిరంగ మూత్ర విసర్జనతో దుర్గంధం వెదజల్లుతోంది. ఆ ప్రాంతంలో చెత్త చెదారం తో కూడిన నిండిపోవ డంతో ప్రయాణికులు జంకుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆచరణకు నోచుకోని గద్వాల బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చామకూర రాములు మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటు



### సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ, ఆగష్టు 31 (ప్రభాత ఉదయం) : జనగామ డివిజన్ లో అమరజీవి ఏసిరెడ్డి నరసింహా రెడ్డి సూచన సలహాలతో రైస్ మిల్లు హమాలి మిల్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసి గత 50 సంవత్సరాలుగా అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించిన దాంట్లో హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారంలో వారి వేతనాల పెంపు సౌకర్యాలు కలిగించే పోరాటాలలో చామకూర రాములు మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉండి ఎన్నో పోరాటాలకు సిఐటియు నాయకుడిగా ఎర్రజెండా చేతబట్టి చామకూర రాములు నాయకత్వం వహించినాడని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఈ రోజు వారు అకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఉదయం మరణించారు. జనగామ మండలం మరిగడ గ్రామంలోని వారి ఇంటి వద్ద రాములు పార్థివ దేహంపై ఎర్రజెండా పార్టీ పతాకాన్ని కప్పి అమరవీరుల గీతాలు ఆలపించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మరిగడి గ్రామం అంటేనే కమ్యూనిస్టు ఉద్యమాలకు పెట్టని కోటని ఈ గ్రామంలో అనేక పర్యాయాలు సిపిఎం గ్రామ సర్పంచులను, ఎంపీటీసీలను గెలిపించడంలో రాములు కీలక పాత్ర పోషించా రని అలాగే జనగామ నియోజక వర్గంలో సిపిఎం రెండు పర్యాయాలు గెలిచిన సందర్భం లో కూడా హమాలీ కార్మికులను మరిగడి చుట్టు పక్క గ్రామాల ప్రజలను సమీకరించి సిపిఎం పక్షాన నిలబెట్టడంలో కీలక భూమిక పోషించారన్నారు. మరిగడి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో అనునిత్యం పాలుపంచుకొని ప్రతి కుటుంబంతో విడదీయరాని బంధం వారు ఏర్పరచుకు న్నారని తెలిపారు. తను పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి తన సుదీర్ఘ జీవితంలో సిపిఎం ఎర్రజెండా తప్ప మరో జెండా పట్టలేదని గొప్ప పోరాట యోధుడు రాములని కొనియాడారు.

నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాస్తుందని కార్మిక సంఘాలు పెట్టు కోవడానికి వీలు లేని పద్ధతు లలో చట్టాలు చేసిందని కార్మికుల నిజ వేతనాలు పడిపోయాయని కార్మికుల హక్కుల కోసం కష్ట జీవుల రాజ్యం కోసం ప్రజా పోరాటాలు ఉధృతంగా నడపడమే రాములు ఆశయాలు సాధించే కొనసాగింపు అని ఈ సందర్భంగా వారు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పోత్కనూరి ఉపేందర్, సిపిఎం మరిగడి గ్రామ నాయకులు బోడ రాములు, కూరాకుల శ్రీనివాస్, దండు శ్రీను, బాల్నే కిష్టయ్య, కాసాని సిద్దులు, ఎదుల వెంకటయ్య, మచ్చ నారాయణ, బోడ లక్ష్మయ్య, సాంబరాజు మల్లేష్, వంగ కవీణ్, కాసాని మల్లేష్, బండి చెందర్, రామావత్ బిక్కు, బోడ మహేందర్, మచ్చ పాండు, కాసాని నర్సింహులు, బాల్నే శ్రీకాంత్, కూరాకుల సమయ్య, గుగులోతు కిషన్, కూకట్ల నర్సయ్య, గుగులోతు శ్రీను, గుగులోతు ప్రవీణ్, బండి రాములు తదితరులు పాల్గొన్నారు.

# పూజలు, భజనలతో కళకళలాడుతున్న నవ జ్యోతి యూత్ క్లబ్ పరిసరాలు

### వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పి రవీందర్ (చిన్న) ఆద్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు



నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వినాయక మండపం వద్ద భజనలు చేస్తున్న భక్తులు

బుద్వేల్, ఆగష్టు 31(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లో నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడు పి రవీందర్ (చిన్న) ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన



గణనాధుడు

గణనాధుని మండపంలో పూజలు , భజనలతో యూత్ క్లబ్ పరిసరాలు కళకళలాడుతున్నాయి. ఐదవ రోజు కవి, గాయకులు, రచయిత మన్నె మహాత్మా రావు ఆద్వర్యంలో భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె మహాత్మా రావు, జి రాములు లు పాడిన పాటలు భక్తులను, స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భజనల లో కృష్ణ, వై గోపాల్, జి వేణుగోపాల్, రమేష్, సూర్య ప్రకాష్, ఎస్ నరసింహ, నరసింహ రాజు, ఇ శ్రీకాంత్, ఎం శ్రీనివాస్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పూజ, భజన ఏర్పాట్లను బి రాజేందర్, బి రవి కిరణ్, సాయి లు పర్యవేక్షించారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన బీజేపీ నాయకులు



మారుతి ఎంక్లేవ్ కాలనీలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఎం వనిత రెడ్డి

బుద్వేల్, ఆగష్టు 31 (ప్రభాత ఉదయం) : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్ ను రాజేంద్రనగర్ సర్కిల్ లో బీజేపీ నాయకులు తిలకించారు. వర్షాకాలంలో ప్ర కృతి వైపరీత్యాల వలన ప్రజలు ఇబ్బం దులు పడకుండ బీజేపీ నాయకులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ప్రధాని కోరారు. దల్ సరస్సులో జరిగిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ లో యువ ఆటగాళ్ల ప్రతిభ ను ప్రధానమంత్రి ప్రశంసించారని, ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలన్నారు. పండు గల సందర్భంగా వోకల్ ఫర్ లోకల్ ఆత్మ స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను వినియోగిం చాలని ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక బలమైన అడుగు అవుతుం దని చెప్పడంతో బీజేపీ నాయకులు ఆ దిశలో ప్రజలను చైతన్యం చేయాలని నిర్ణయించుకున్నారు.



కృష్ణా నగర్ కాలనిలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బీజేపీ నాయకులు




# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం: బిజెపి నాయకురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోడీ మాతృమూర్తిని విమర్శిస్తూ నోటికి వచ్చిన విధంగా పచ్చి బూతులు తిడుతూ మాట్లాడటం జరిగింది. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలి అని ప్రయత్నిస్తుండగా పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు బిజెపి జిల్లా మహిళ మోర్చా నాయకురాలు కృష్ణ వేణి,బండల పద్మావతి ,అక్కల రమదేవి, సమత, భారతి తదితరులు ఉన్నారు.

# ఎన్ఏబీఎల్ ఆడిట్ విజయవంతం




కార్మిక నాయకుడు చామకూరి రాములు కు జోహార్లు అరిపిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) జిల్లా కేంద్రం గద్వాలలోని ఐడిఓసి కార్యాలయంలో ఉన్న జిల్లా నీటి పరీక్ష ప్రయోగశాల (మిషన్ భగీరథ ఇంట్రా) ఎన్ఏబీఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలబ్రేషన్ లేబరేటరీస్) తనిఖీ కార్యక్రమం విజయవంతమైంది. మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈ పరమేశ్వరిల ఆదేశాల మేరకు ల్యాబ్ ఇంచార్జి ఏఈ నూర్ ఉల్ హక్ ఆధ్వర్యంలో జీ.టీ.ప్రదీప్ కుమార్ , గౌరి ప్రసాద్ లు శని, ఆదివారం రెండు రోజులపాటు ల్యాబ్ ను తనిఖీ చేశారు. అయితే వీరు ప్రయోగశాలలో సిబ్బంది చేపట్టే నీటి నాణ్యత పరీక్షలతో పాటు రికార్డులు, ఫైల్స్ లను పరిశీలించారు. కార్యక్రమంలో క్వాలిటీ మేనేజర్ రాంభూపాల్ రెడ్డి, టెక్నికల్ మేనేజర్ నరేష్, డిప్యూటీ క్వాలిటీ మేనేజర్ జగదీష్, సిబ్బంది అన్వర్, దేవేందర్ రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం



నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని సన్నిధిలో అన్న దానం చేసి పూజలు చేసిన శ్యామల గంగాధర్ కుటుంబ సభ్యులు

### అన్న దానం చేసిన శ్యామల గంగాధర్ కుటుంబ సభ్యులు

బుద్వేల్, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని మండ పంలో శనివారం సాయంత్రం యూత్ క్లబ్ సభ్యులు శ్యామల గంగాధర్, స్వప్న కుటుం బ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజలలో నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పీ రవీందర్ (చిన్న) , గంగాధర్ మాతృ మూర్తి శ్యామల లలిత, బావ లక్ష్మీ దాస్, అక్క సంధ్యారాణి, శ్యామల దామోదర్, అన్నపూర్ణ లతో పాటు వారి సంతానం పాల్గొన్నారు.



డాక్టర్ గోపాల్ లాల్



రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కార్యాలయం

# వ్యవసాయ శాస్త్రవేత్తలకు శిక్షణ ఇచ్చే కేంద్రం నార్మ్

## నేడు 50వ వ్యవస్థాపక దినోత్సవం

బుద్వేల్, ఆగస్టు31 (ప్రభాత ఉదయం) : సెప్టెంబర్ 1వ తేదీన రాజేంద్రనగర్ లోని నార్మ్ 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. భారత వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నార్మ్ కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా ఎంపికై భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ పరిశోధన, విద్యా కేంద్రాలలో శాస్త్రవేత్తలుగా చేరే ప్రతి ఒక్కరికి రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో మూడు నెలల పాటు పౌండేషన్ కోర్సు నిర్వహిస్తారు. వ్యవసాయ యువ నిపుణులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో వ్యాపార మెళకువలు నేర్పించి వారి ద్వారా దేశంలో ఉన్న రైతాంగానికి మేలు చేసే విదంగా స్టార్టప్ లకు ఏర్పాటు చేయడానికి ప్రోత్సాహం కల్పిస్తారు. ఫార్మర్ ప్రొడ్యుసర్ కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి రైతు సంక్షేమం కోసం భాగస్వాములౌతున్నారు. వ్యవసాయంలో యువ నిపుణులకు డిగ్రీ ప్రోగామ్ నిర్వహించి దేశంలోని మారుమూల గ్రామాల రైతులకు, వ్యవసాయ కూలీలకు, రైతు మహిళలకు మేలు చేసే అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. అందుకే భారత దేశ వ్యవసాయ రంగంలో రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనెజ్మెంట్ ( నార్మ్) పెద్దన్నగా వ్యవహరిస్తుందని చెప్పవచ్చు. ఐసీఏఆర్ సహకారంతో 1976లో రాజేంద్రనగర్ లో స్థాపించబడిన నార్మ్ సెప్టెంబర్ 1న 50వ వ్యవస్థాపక దినోత్సవాలను జరుపుకొంటున్నారు . వ్యవసాయ పరిశోధనలు, వ్యవసాయ విద్య, విస్తరణ విద్యల గురించి శిక్షణలు, పరిశోధనలు చేస్తు ముందుకు సాగుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం నిరంతరం నార్మ్ కృషి చేస్తుంది. వ్యవసాయ విద్య ద్వార వ్యవసాయ రంగం లో పనిచేస్తున్న వారికి వ్యక్తిగతంగా, సంస్థ పరంగా మంచి సామర్థ్యాన్ని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతుంది

**వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఇచ్చే ఫౌకార్స్ శిక్షణకు నార్మ్ కేంద్రం :**

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్) ద్వారా ఎంపిక కాబడిన వ్యవసాయ యువ శాస్త్రవేత్తలకు నార్మ్ లో ఫౌండేషన్ కోర్సును నిర్వహిస్తారు. ప్రస్తుతం 115వ పౌండేషన్ కోర్సు జరుగుతుంది. అంటే వ్యవసాయ శాస్త్రవేత్తలుగా చేరిన ప్రతి ఒక్కరు నార్మ్ లో శిక్షణ పొందాల్సిం దే. యువ వ్యవసాయ శాస్త్రవేత్తలకు నాయకత్వ అభివృద్ధిపై శిక్షణ ఇస్తారు. అంతేకాకుండ వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క శాస్త్రవేత్త, అధికారి రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో శిక్షణ పొందాల్సిందే. వ్యవసాయ శాస్త్రవేత్తలకు నైపుణ్యాభివృద్ధి ని అందిస్తు ముందుకు సాగుతుం ది. వ్యవసాయ అనుబంధ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారికి పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్- అగ్రి బిజినెస్ మేనెజ్మెంట్లో డిగ్రీ ప్రోగ్రామ్ లు చేపట్టి దేశం నలుమూలల వారిని వ్యవసాయ రంగంపై పనిచేసేలా ప్రోత్సహిస్తుంది. సెప్టెంబర్ 1వ తేదీన నార్మ్ 50వ వ్యవస్థాపక దినోత్సవాలను నిర్వహిస్తుంది. సోమవారం నిర్వహించనున్న నార్మ్ 50వ వ్యవస్థాపక దినోత్సవంలో అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డు (ఏఎస్ఆర్) విశ్రాంత చైర్మన్ డాక్టర్ గురుబచన్ సింగ్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానించి ఆయన చేత విద్యార్థులకు అవగాహన కల్పిం చనున్నారు. ఆయనతో పాటు నాబార్డు విశ్రాంత చైర్మన్ డాక్టర్ చింతల గోవిందరాజులు, పీవీ నర్సింహ్మారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్, ఐసీఏఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (హెచ్ఎర్) డాక్టర్ సీమ జగ్గీలను ఆహ్వానించారు.

**వ్యవసాయరంగానికే దిక్సూచి నార్మ్. డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్**

రాజేంద్రనగర్ లోని నార్మ్ భారత దేశ వ్యవసాయ రంగానికే ఒక దిక్సూచి గా పనిచేస్తుంది. వ్యవసాయ విద్యా పరిశోధన, నూతన ఆవిష్కరణలను కనుక్కొవడం, పాలసీ ల రూపకల్పన చేయడం లాంటి కార్యక్రమాలకు వేదికగా నార్మ్ ఉంది. వ్యవసాయ రంగానికి దిశ దశ చూపే సంస్థగా 50 సంవత్సరాలుగా దేశానికి సేలందిస్తుంది.

# గగన్ పహాడ్‌లో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు శీలం తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు



పత్తి కుంట వద్ద వినాయక నిమజ్జనం కోసం వచ్చిన భక్తులు



పత్తి కుంట వద్ద వినాయక ఉత్సవ కమిటీ నాయకులు వై శ్రీధర్, జోగి రవి, ఈ వేణు గోపాల్, ఎన్ స్వామి, నరసింహ, ఎం ఐలయ్య తదితరులు



రాంబాగ్ లో వినాయకుణ్ణి దర్శించుకున్న ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు

రాజేంద్రనగర్, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ లో వినాయక నవరాత్రుల ఐదవ రోజున నిమజ్జన కార్యక్రమాలు జోరుగా జరిగాయి. మంచినీళ్ల చెరువు, వినాయక కొలను ఉన్న పత్తికుంట ప్రాంతానికి వందల సంఖ్యలో వినాయకులను నిమజ్జనం కోసం తీసుకువచ్చారు. దీంతో పత్తికుంట వద్ద భక్తుల కోలహాలం కనిపించింది. రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ తో పాటు సమితి సభ్యులు ఇవేణుగోపాల్, ఎన్ స్వామి, నర్సింహ్మ, జోగి రవి, మోంద్ర ఐలయ్య తదితరులు దగ్గరు ండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్య సన్నిధిలో రాజేంద్రనగర్ కు చెందిన శ్యామల గంగాధర్ కుటుంబ సభ్యులు అన్నదానం చేసి పూజలు నిర్వహించారు. అత్తాపూర్ శ్రీ ఆంజనేయ స్వామీ దేవాలయం అవరణలో లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ వాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంబాగ్ లో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు వినాయక మండపాలను దర్శించుకుని బం దోబస్తు ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వివిధ ప్రాం తాలలో జరిగిన పూజా కార్యక్రమాలలో నాయకులు పి.రవీందర్ (చిన్న) , వనం శ్రీరాంరెడ్డి, శీలం తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



లక్ష్మీ గూడ లో పూజలలో పాల్గొని అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి









అత్తాపూర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న దానం చేస్తున్న లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ వాసులు





# కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గృహ నిర్బంధం



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ప్రగతి కాలనీలోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేసిన మైలార్ దేవుపల్లి పోలీసులు

బుద్వేల్, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) : ప్రధానమంత్రి నరేంద్రమోడీ తల్లి పట్ల ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అనుచిత వాఖ్యలు చేశారంటు నిరసన తెలపడానికి వెళ్లడానికి ప్రయత్నించిన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలారోవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాన్ రెడ్డి ని మైలార్దేవుపల్లి పోలీసులు ఆదివారం ప్రగతి కాలనీ లో గృ హ నిర్బంధం చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లి పట్ల అనుచితంగా మాట్లాడటం తగదన్నారు. ఆ మాటలను రాహుల్ గాంధీ వెనుకకు తీసుకోవాలన్నారు.

# ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యపరిచేందుకే ఆర్టికల్ 130 సవరణ

## రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం.

## ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశశీలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



ఎంసిపిఐ (యు) సమావేశంలో మాట్లాడుతన్న గాదగోని రవి

శేరిలింగంపల్లి : ఆగష్టు 30, (ప్రభాత ఉదయం) ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యపరచేందుకే ఆర్టికల్ 130 సవరణని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కలరాస్తుందని ఘాటుగామర్శించారు. ఎంసిపీఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం మియాపూర్ జరిగింది. ఈకార్యక్రమానికి రవి ముఖ్య అతిధి గావిచ్చేసి ప్రసంగించారు. సమావేశానికి ముందు ఇటీవల వృద్ధాప్యం అనారోగ్యంతో మరణించిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఎంసిపిఐ(యు) నాయకులు కామ్రేడ్ మొద్దు సదానందం, ఆకారపు మల్లయ్యలకు సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాదగోని రవి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రతిపక్షంలో ఉన్న పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 130కి సవరణ తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరలు లాంటి సమస్యలతో సతమత మవుతున్న ప్రజలకు అండగా క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు రెండు రోజుల పాటు కామ్రేడ్ తాంద్ర రామచంద్రయ్య భవనంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన 18 సంవత్సరాల నిండిన భారత పౌరుల ఓటు హక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రమే లిస్టుల్లో ఉంచి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను తొలగించి అడ్డదారిన తమ అధికార ప్రాబల్యాన్ని నియంతృత్వాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుదన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ సైతం తమకు అనుకూలంగా మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బీహార్లో 65 లక్షల ఓట్ల తొలగింపు అని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మార్చి వేసే విధంగా చట్ట సవరణలకు పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే రాజ్యాంగంలోని 130 ఆర్టికల్ సవరణకు పూనుకున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తే అందే స్థాయిలో ఉవ్వెత్తున ఉద్యమాలు లేస్తాయని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని 2014లో హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మద్దతు ధర చట్టం చేయకపోవడం అన్యాయమని మరోవైపు విదేశీ పత్తి దిగుమతులపై 11 సుంకాన్ని ఎత్తివేయడం పత్తి రైతులపై పిడుగులు వేసినట్లు అయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు గత పది ఏళ్ల కాలంలో మూడంతలు పెరిగాయాని శ్రమజీవుల వేతనం మాత్రం పెంచలేదని ఆవేదనవ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ఆస్తులు మాత్రం అనేక రెట్టింపులు పెరిగాయని మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో పేదల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తూ దేశ సంపదను వారికే కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో నియంతృత్వ మతోన్మాద మోడీ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని ఆశ కల్పించి కేవలం కొన్ని హామీలను మాత్రమే అరాకొరగా అమలు చేస్తు గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ అధికార పబ్బం గడుపుతున్నదని రాష్ట్ర ప్రజలు ఎంతో నిరాశతో ఉన్నారని ఇప్పటికైనా ప్రజల సమస్యలను విస్మరించకుండా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులు ప్రజలకు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లపు ఉపేందర్ గోనె కుమారస్వామి వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్,వి తుకారాం నాయక్,ఎన్ రెడ్డి హంసారెడ్డి పెద్దారపు రమేష్,మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు మైదం శెట్టి రమేష్,తుడుం అనిల్ కుమార్ నాగెళ్లి కొమురయ్య,కంచ వెంకన్న కర్ర రాజిరెడ్డి,వంగల రాధసుధ, తాండ్ర కళావతి, కుసుంభ బాబూరావు,అంగడి పుష్ప ,గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి,పల్లె మురళి,పి.భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608